క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం

చిట్యాల: పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఏంపీఎల్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం నార్కట్‌పల్లి సీఐ కె.నాగరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, ఎంపీఎల్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఈజయ్‌కుమార్, జీఎం సదన్‌బాబు, డేవిడ్ రాజు, వినయ్‌కుమార్, కరుణాకర్ పాల్గొన్నారు.

నేడు భూ భారతిపై అవగాహన సదస్సులు

చండూరు, మునుగోడు, గట్టుప్పల్,నాంపల్లి, మర్రిగూడ : భూభారతి చట్టంపై చండూరు, మునుగోడు, గట్టుప్పల్,నాంపల్లి, మర్రిగూడ మండల కేంద్రాల్లో గురువారం అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయా మండలాల తహసీల్దార్లు తెలిపారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిలుగా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. రైతులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

నాంపల్లి : వరి ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం మిల్లర్లకు ఆదేశాలు జారీ చేసినా నాంపల్లిలో సన్న ధాన్యం కొనుగోలు చేయడం లేదని సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. నాంపల్లిలో ఏర్పాటు చేసిన సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సీపీఎం నాయకులతో కలిసి సందర్శించి మాట్లాడారు.

పొంగులేటికి స్వాగతం

నకిరేకల్ : హైదరాబాద్ నుంచి తుంగతుర్తి నియోజకవర్గ పర్యటనకు వెళ్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం నకిరేకల్ బైపాస్‌లో కొద్ది సేపు ఆగారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మట్టిపల్లి వీరేందర్, విజయ్ తదితరులు ఉన్నారు.

ఆలయ ఆవరణలో షెడ్డు నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాతలు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో గల శ్రీవారి జాల వేణుగోపాలస్వామి దేవస్థానం ఆవరణలో షెడ్డు నిర్మాణానికి గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ, మాజీ సర్పంచ్ నడింపల్లి అంజమ్మ–జగన్ బుధవారం రెండు లక్షల రూపాయల విరాళం అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దోసపాటి ప్రసాద్, అయిత రాజు, రమేష్, సామ కొండల్‌రెడ్డి, రాధారపు భిక్షపతి పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

మునుగోడు: పోషణ పక్షంలో భాగంగా బుధవారం మునుగోడులోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో సీడీపీఓ లావణ్యకుమారి, ఎంపీడీఓ శాంతకుమారి, ఏసీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

గట్టుప్పల్ : తేరట్‌పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కిన్నెర భూలక్ష్మి కూతురు నవ్య వివాహానికి బుధవారం మాజీ సర్పంచ్ వీరమళ్ల శ్రీశైలంగౌడ్ రూ.50 వేలు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మలిగ శ్రీశైలం, సింగం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ గొరిగె సత్తయ్య, నర్సింహ పాల్గొన్నారు. అదేవిధంగా అంతంపేట గ్రామానికి చెందిన భీమనపల్లి సైదులు ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. కాగా గ్రామస్తులు సేకరించిన రూ.2,38,000 నగదును బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు.

విద్యార్థులకు సన్మానం

మర్రిగూడ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పది మంది విద్యార్థినులను అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

చెత్త సేకరణ ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..

మర్రిగూడ : మండలంలోని రాజాపేటతండాలో కొన్ని రోజులుగా చెత్త సేకరణ నిలిచిపోయింది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై గత శుక్రవారం సాక్షి దినపత్రికలో 'రాజాపేటతండాలో నిలిచిన చెత్త సేకరణ' కథనం ప్రచురితమైంది. స్పందించిన ఎంపీఓ బి.రవికుమార్ సోమవారం గ్రామపంచాయతీ సిబ్బందితో మాట్లాడారు. చెత్త సేకరణ చేయాలని ఆదేశించడంతో మంగళవారం ఉదయం నుంచి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్తను సేకరించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన సాక్షి దినపత్రికకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మార్సీకి చేరిన యూనిఫాం క్లాత్

- పాఠశాలల వారీగా పంపిణీ చేస్తున్న అధికారులు
- మహిళా సంఘాల సభ్యులకు తయారీ బాధ్యత
- కనగల్ మండలంలో 2610 మంది విద్యార్థులు
- ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున పంపిణీ



కనగల్ ఎమ్మార్సీలో యూనిఫాం క్లాత్

కనగల్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 2025–26 విద్యా సంవత్సరంలో ప్రారంభం రోజున యూనిఫాం అందించేందుకు రాష్ట్ర విద్యాశాఖ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా యూనిఫాం తయారీ బాధ్యతను స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు అప్పగించింది. ఇప్పటికే యూనిఫాం తయారీకి అవసరమైన క్లాత్‌ను ప్రభుత్వం ఎమ్మార్సీ(మండల రిసోర్స్ సెంటర్) లకు సరఫరా చేసింది. కనగల్ మండలంలో పాఠశాలల వారీగా అవసరమైన క్లాత్‌ను అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ముందుగా ఒక్కో జత..

కనగల్ మండలంలోని 42 ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 2610 మంది విద్యార్థులు ఉన్నారు. 1554 మంది విద్యార్థినులు 1056 మంది విద్యార్థులు ఆయా పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారు. వీరికి ముందుగా ఒక్కో జత యూనిఫాం అందించనున్నారు. ఇందుకోసం మండలంలో మహిళ స్వశక్తి స్కూల్ యూనిఫాం కుట్టే కేంద్రాలను ఏర్పాటు చేసి టైలరింగ్ వచ్చిన మహిళా సంఘాలతో యూనిఫాం కుట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గతేడాది డీఆర్‌డీఏ ద్వారా మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 26 మహిళా సంఘాల్లోని 26 మంది సభ్యులతో యూనిఫాం కుట్టించారు. ఈ ఏడాది సైతం మహిళా సంఘాల సభ్యులతో యూనిఫాం కుట్టించేలా చర్యలు చేపట్టారు. ప్రభుత్వం విద్యార్థుల యూనిఫాం తయారీ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించడంపై పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా గతేడాది ఒక్కో జతకు రూ.75 చెల్లించారని, ఈ ఏడాది కూలీ రేటు పెంచాలని మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు.

మొదటగా ఒక జత ఇస్తాం



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మొదట ఒక జత యూనిఫాం తయారు చేసి ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. యూనిఫాం తయారీకి అవసరమైన క్లాత్ అందించారు. స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు క్లాత్ సరఫరా చేసి యూనిఫాం తయారీకి చర్యలు తీసుకుంటున్నాం. మొదటగా ఒక జత యూనిఫాం ఇస్తాం

–పద్మ, కనగల్ ఎంఈఓ

ఒక్కో జతకు రూ.75



గతేడాది 26 మహిళా సంఘాల్లోని 26 మంది మహిళలు విద్యార్థులకు స్కూల్ యూనిఫాం కుట్టారు. ఒక్కో మహిళకు 100 జతలు కుట్టే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుంది. ప్రభుత్వం ఒక్కో జతకు రూ.75 చెల్లిస్తుంది. మండలంలోని ఆరుగురు మహిళలు మాస్టర్ ట్రైనర్లుగా జిల్లా కేంద్రంలో శిక్షణ పూర్తిచేశారు. శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లతో క్లాత్‌ను కొలతలు ఇచ్చి మహిళా సంఘాలకు అందజేస్తారు.

–సంకు హరి, ఏపీఎం కనగల్

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్ : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై ఇంటి స్థలం ఉన్న పేదలందరికీ ప్రభుత్వం నాలుగు విడతలుగా రూ.5 లక్షలు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ యారాల అశోక్‌రెడ్డి, హౌజింగ్ డీఈ రామకృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీఓ చింతమల్ల చలపతి, మాజీ జెడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, రెడ్డిపల్లి సాగర్, కొండ లింగస్వామి, పెద్ది సుక్కయ్య, ఐతగోని నర్సింహ, చెవుగోని సాయిలు ఉన్నారు.

పోప్ జాన్‌పాల్ ఫ్రాన్సిస్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న క్రిస్టియన్ నాయకులు

నల్లగొండ టౌన్: పోప్ జాన్‌పాల్ ఫ్రాన్సిస్ మృతి బాధాకరమని సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ప్రెసిడెంట్ టీఎస్ క్రిస్టోఫర్ అన్నారు. నల్లగొండలోని పెద్ద గడియారం చౌరస్తాలో గల సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పోప్ జాన్ పాల్ ఫ్రాన్సిస్ చిత్రపటానికి బుధవారం ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పసల శౌరయ్య, రేకల భద్రాద్రి, పి.జె.జేమ్స్, బ్రదర్ బి.జాకోబ్, పాస్టర్ బంక ప్రవీణ్ కుమార్, జయప్రకాష్, పాస్టర్ ప్రదీప్ సామ్యూల్, ఆనందప్రసాద్, లూర్దు రాజు, బెంజమిన్, నతానియల్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీలు



నల్లగొండ టూటౌన్ : నిరసన వ్యక్తం చేస్తున్న ఏబీవీపీ నాయకులు



చిట్యాల : కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న మహిళలు



కట్టంగూర్ : కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



కేతేపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్ : జమ్మూ కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రదాడిని ఖండిస్తూ ఎంజీ యూనివర్సిటీ ఆవరణలో బుధవారం ఏబీవీపీ నాయకులు నిరసన వ్యక్తం చేసి ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ యూనివర్సిటీ అధ్యక్షుడు హనుమాన్, ఎంజీయూ కో కన్వీనర్ మానేశ్వర్‌చారి, ఉపాధ్యక్షుడు సూర్య, విజయ్, వెంకటేశ్, దినేష్, జావేద్, మహేందర్, ప్రదీప్, లోకేష్, నితిన్ పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): కశ్మీర్‌లో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తున్నామని అలిండియా లాయర్స్ యూనియన్(ఐలు) జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల శంకరయ్య అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

సియాన్ యూత్ ఆధ్వర్యంలో..

నల్లగొండ టౌన్: జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఉగ్రవాదుల దాడితో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ బుధవారం రాత్రి నల్లగొండలోని పెద్ద గడియారం సెంటర్‌లో సియాన్ యూత్ సభ్యులు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సియాన్ యూత్ సభ్యులు డి.ప్రేమ్‌కుమార్, టి ప్రవీణ్ కుమార్, సాయిరాజ్, స్టీఫెన్, భరత్, అశోక్, జోసెఫ్, బన్నీ, మనోజ్, చింటు, పండు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద బుధవారం ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర సంయుక్త కార్యదర్శి సిలివేరు శివ మాట్లాడుతూ హిందూ పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపి అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్నారన్నారు. టూరిస్టులను కిరాతకంగా కాల్చి చంపిన ఉగ్రవాదులను వదిలిపెట్టవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాలకూరి శివ, సంపత్, విఘ్నేష్, శంకర్, చందు, అరవింద్, కార్తిక్ పాల్గొన్నారు.

బీజేపీ కొవ్వొత్తుల ర్యాలీ

నల్లగొండ టూటౌన్: జమ్ము కశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి సంతాపంగా బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నల్లగొండలోని గడియారం సెంటర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పర్యాటకులను కాల్చి చంపడాన్ని నిరసిస్తూ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ హిందూ మతానికి చెందిన పర్యాటకులను పేర్లు అడిగి కాల్చి చంపడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిల్లి రామరాజుయాదవ్, చింత ముత్యాలరావు, పోతేపాక లింగస్వామి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాల వెంకటేశం, గడ్డం మహేష్, రావెళ్ల కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళి

చిట్యాల: జమ్ముకశ్మీర్‌లో ఉగ్రమూకల దాడిలో మృతులకు చిట్యాల మున్సిపాలిటీలోని పదో వార్డులో కొవ్వొత్తులతో బుధవారం రాత్రి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు చికిలంమెట్ల అశోక్, మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ర్యాలీ

కేతేపల్లి: జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి సంతాపంగా మండల కేంద్రంలో బుధవారం బీజేపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్, నాయకులు చెరుకు రోషయ్య, అయితగోని అనిత, తాడోజు నర్సింహాచారి, సమ్మెట విజయలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

పహల్‌గామ్ మృతులకు నివాళి

కట్టంగూర్ : జమ్ము కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన భారత పౌరులకు నివాళులర్పిస్తూ బీజేపీ మండల నాయకులు బుధవారం కట్టంగూర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గోలి ప్రభాకర్, పులకరం శంకర్, పబ్బు వెంకటేశ్వర్లు, కోమటి భాస్కర్, పాదూరి వెంకట్‌రెడ్డి, చెరుకు నాగరాజు, నర్సింగ్ సుధాకర్, అంతటి రాజు, గోపి, లక్ష్మి, శంకర్, జలేంద్రాచారి తదితరులు ఉన్నారు.

భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



కట్టంగూర్: సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, చిత్రంలో నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి: భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో బుధవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులకు లేఖ రాస్తామన్నారు. సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎన్‌డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి, కేతేపల్లి తహసీల్దారు ఎన్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంపీఓ

కట్టంగూర్ : భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కట్టంగూర్ తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం–2025 పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. తహసీల్దార్ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ భూ భారతి చట్టంలో రైతుల సమస్యలు పరిష్కరించడంతోపాటు ఆధార్ కార్డు మాదిరిగానే భూధార్ కార్డులను ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. అనంతరం కట్టంగూర్ హైస్కూల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్లగొండ ఆర్డీఓ యారాల అశోక్‌రెడ్డి, తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశ్‌రావు, ఎంఈఓ అంబటి అంజయ్య, మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, రైతులు ఉన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

కట్టంగూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల స్పోర్ట్స్ అండ్ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ అంబటి అంజయ్య, ఉపాధ్యాయులు కొంక ఆంథోని, పీడీ విజయ్‌కుమార్, అబ్దుల్ గఫూర్, చిన్ని శ్రీనివాస్, సునంద, తేజస్విని ఉన్నారు.

జూన్ 2 నుంచి భూ భారతి చట్టం అమలు

నార్కట్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీ నుంచి భూ భారతి చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకురానుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ×భూ భారతి చట్టం–2025₹పై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. భూ భారతి పోర్టల్ ద్వారా ప్రతి సంవత్సరం భూముల రికార్డులను అప్‌డేట్ చేస్తారన్నారు. కింది స్థాయిలో తప్పులు జరిగినా, అన్యాయం జరిగినా పైస్థాయికి అప్పీల్‌కి వెళ్లేదుకు భూ భారతిలో అవకాశం ఉందన్నారు. ముందుగా రైతులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానాలు అందించారు. కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ రామకృష్ణ, సిబ్బంది తరుణ్, భవాని, విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించిన కలెక్టర్, ఎమ్మెల్యే

నకిరేకల్ : మండలంలోని నోముల గ్రామంలో దాతల సహకారంతో రూ.50 లక్షల వ్యయంతో శ్రీ విజయకనకదుర్గాదేవి ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు మే 4 నుంచి 8వ తేదీ వరకు జరగనున్నాయి. విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ ఆహ్వాన ప్రతికలను బుధవారం నకిరేకల్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే వేముల వీరేశం, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాగలక్ష్మి, డీటీ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

రామగిరి (నల్లగొండ): ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం నల్లగొండ మండలం గుట్టకిందిఅన్నారంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో డీసీఎంఎస్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి మాట్లాడారు. లారీల అవసరాన్ని గమనించిన అక్కడి నుంచే మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్‌తో మాట్లాడి లారీలు ఏర్పాటు చేయించారు. అనంతరం వెలుగుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యానాయక్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్ పాల్గొన్నారు.

రాజగోపుర శిఖర కలశ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం: మండలంలోని వల్లాల గ్రామంలో గల శ్రీపార్వతీరామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన ఆలయ ముఖద్వార రాజగోపుర శిఖర కలశ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ముగిశాయి. బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రాజగోపుర శిఖర కలశాలకు ప్రత్యేక పూజలు చేసి, హోమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపుర నిర్మాణానికి రూ.10 లక్షలు అందించిన ఆలయ అనువంశిక ధర్మకర్త గార్లపాటి శ్రీనివాసరెడ్డి–కోమలి దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పూజలో పాల్గొన్నారు. కొండగడప హరిప్రసాద్‌శర్మ బృందం, ఆలయ అర్చక పురోహితులు వావిలాల వేణునాథశర్మ, రామలింగయ్యశర్మ, ఫణికుమార్‌శర్మల నేతృత్వంలో ప్రతిష్ఠాపన వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్, మాజీ ఎంపీటీసీ మాదగోని కవితరామలింగయ్య పాల్గొన్నారు.

ఎంపీడీఓపై విచారణ

మర్రిగూడ : ప్రజా సంక్షేమ పథకాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరు సత్యనారాయణ గత నెల 25న మర్రిగూడ ఎంపీడీఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావ్‌బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో విచారణ చేపట్టారు. అదేవిధంగా సరంపేట గ్రామంలో పాత పనులకు కొత్త బిల్లులు చేస్తున్నారని వచ్చిన ఆరోపణలపై డ్రాగన్ తోటను పరిశీలించారు. వివరాలను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు డిప్యూటీ సీఈఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చినమునయ్య, ఇన్‌చార్జ్ ఏపీఓ వివేక్‌సాగర్, ఉపాధిహామీ టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

శాలిగౌరారం: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మనిమద్దె జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముషం శ్రీనివాసులు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని మనిమద్దె గ్రామంలో బుధవారం నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సహజ, భాస్కర్‌రెడ్డి, డి.శ్రీనివాసులు, వెంకటేశ్వర్, రమణారెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ టూటౌన్ : సమ్మర్ క్యాంప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కరాటే నేర్చుకోవాలని సాందీప్ హైస్కూల్ చైర్మన్ గానూతుల సత్యనారాయణరెడ్డి కోరారు. షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమ్మర్ క్యాంపు బ్రోచర్లను బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 24 నుంచి మే 31 వరకు సాందీప్ స్కూల్ ఆవరణలో కరాటే, కిక్ బాక్సింగ్, నాన్ ఛాక్, జూడో శిక్షణ ఉంటుందని తెలిపారు. వివరాలకు 9849528349 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

అప్రమత్తంగా ఉండాలి

తిప్పర్తి : వేసవి సెలవుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణ అన్నారు. బుధవారం విద్యార్థులు, తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన



తిప్పర్తి : గడ్డికొండారంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి

తిప్పర్తి : ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి జాబితాను పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించారు. కాగా కలెక్టర్ ఆదేశానుసారం బుధవారం మండల గెజిటెడ్ అధికారులు జాబితాను ఇంటింటికీ తిరిగి పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చండూరు : ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు మండల వ్యాప్తంగా బుధవారం నుంచి ఇంటింటి సర్వేను అధికారులు ప్రారంభించారు. తొలి విడతలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి 30లోపు తుది జాబితాను కలెక్టర్‌కు అందించనున్నారు. ఎంపీడీఓ యాదగిరి బోడంగిపర్తిలో, ఎంపీఓ మాధవరెడ్డి పడమటితాళ్లలో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే పకడ్బందీగా చేపట్టి అర్హులకు ఇళ్లు అందిస్తామన్నారు.

విద్యార్థులను అభినందించిన 'చైతన్య' యాజమాన్యం



విద్యార్థులను అభినందిస్తున్న కాలేజీ యాజమాన్యం

నల్లగొండ: ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఎం.ప్రవళ్లిక, బైపీసీలో ఎం.ప్రసన్న, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్.శివాని, బైపీసీలో టి.భవ్య అధిక మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను చైతన్య కళాశాల యాజమాన్యం టి.సురేందర్‌రెడ్డి, జి.మల్లికార్జున్, జి.వెంగళరావు, అధ్యాపకులు అభినందించారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు ఇవ్వాలి



కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

రామగిరి(నల్లగొండ): డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ కాపీలు ఇప్పించడం కోసం అధికారులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సలీం డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 3వ రోజు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో సలీం పాల్గొని మాట్లాడుతూ.. మూడు రోజులుగా ధర్నా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య, అవుట రవీందర్, భూతం అరుణకుమారి, గుండాల నరేష్, బి సరోజ కోటమ్మ నసీం బేగం, జానిబి అలీ, షహనాజ్ బేగం షఫీ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



తేమశాతాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ నరసింహ

మర్రిగూడ : రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, నేరుగా కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని శివన్నగూడ ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ బాలం నరసింహ అన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో ఖుదాబాక్షపల్లి, శివన్నగూడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తేమ శాతాన్ని బుధవారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఆయన వెంట సహకార సంఘం సీఈఓ బండి మధుగౌడ్, ఏఈవోలు అరుణ, సుజాత, సిబ్బంది వెంకటేష్, కిరణ్‌లు ఉన్నారు.